# సాక్షి
ఒడిశా

శనివారం : 5 : డిసెంబర్ : 2020




మంత్రి అరుణ్‌కుమార్ సాహుని బహిష్కరించాలి

• బీజేపీ మహిళా మోర్చా డిమాండ్

3లో

ప్రపంచ స్థాయి మేధావులుగా వెలుగొందాలి

• ఐఐటీ 9వ కాన్వొకేషన్‌లో కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేష్ పొఖ్రియాల్

5లో



కర్రమ్ కుర్రమ్

'కర్రమ్ కుర్రమ్' టైటిల్‌తో ఓ సినిమా తెరకెక్కనుంది. ఇందులో కియారా అద్వానీ లీడ్ రోల్‌లో నటించనున్నారు. ఈ సినిమాలో అప్పడాలు తయారు చేసే అమ్మాయి పాత్రలో కియారా కనిపిస్తారు.

- 8 లో





# ప్రపంచ స్థాయి మేధావులుగా వెలుగొందాలి

• ఐఐటీ 9వ కాన్వొకేషన్‌లో కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేష్ పొఖ్రియాల్



వేదికపై నుంచి మాట్లాడుతున్న ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసరు ఆర్.వి.రాజకుమార్



వర్చువల్ వేదికపై నుంచి మాట్లాడుతున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేష్ పోఖ్రియాల్



ఆన్‌లైన్‌లో డిగ్రీ పట్టాలు అందుకుంటున్న ఐఐటీ ఉత్తర్ణులు

**భువనేశ్వర్:** ఐఐటీ ఉత్తీర్ణులు ప్రపంచ స్థాయి మేధావులుగా వెలుగొందాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేష్ పొఖ్రియాల్ ఆకాంక్షించారు. నగరంలో శుక్రవారం జరిగిన ఐఐటీ(ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)9వ కాన్వొకేషన్‌కి ముఖ్య అతిథిగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన ఆయన కాసేపు మాట్లాడారు. ప్రస్తుతం ఐఐటీ ఉత్తీర్ణత సాధించిన భావి ఇంజినీర్లకు సరికొత్త సవాళ్లు స్వాగతం పలుకుతున్నాయన్నారు. భువనేశ్వర్ ఐఐటీ విద్యార్థుల మేధాశక్తి పేటెంట్‌గా నిలుస్తారని మంత్రి ప్రశంసించారు. వర్చువల్ వేదికపై ఐఐటీ ఉత్తీర్ణులకు డిగ్రీ పట్టాలు ప్రదానం చేయడమనేది ఈ సంస్థ సృజనాత్మకతకు తార్కాణమని చెప్పుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ) అపారమైన జ్ఞాన సముపార్జనకు దోహదపడుతుందని ఆయన అన్నారు. మాతృభాషతో ప్రాథమిక విద్యకు పునాది వేసి, అత్యున్నత చదువులకు నిరంతర సదుపాయం కల్పించేందుకు ఈ కొత్త జాతీయ విద్యావిధానం ఉపయోగపడుతుందన్నారు. నవయువ భారత్ సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మ నిర్భర్ కార్యక్రమానికి ఐఐటీ ఉత్తీర్ణత సాధించిన యువ ఇంజినీర్లు నిజమైన వారధులుగా నిలుస్తారని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సంజయ్ ధోత్రే తెలిపారు. ఈ ఏడాది కరోనా కారణంగా ఐఐటీ పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐఐటీ డైరెక్టరు ప్రొఫెసరు ఆర్.వి.రాజకుమార్, బోర్డు ఆఫ్ గవర్నర్లు అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ సింఘ్ ఆన్‌లైన్‌లో పాల్గొన్న ఐఐటీ ఉత్తీర్ణులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. మొత్తం 446 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆదిత్య పాల్ భారత రాష్ట్రపతి బంగారు పతకం సాధించగా, సంకేత్ డే చౌదరి, సౌవిక్ చక్రవర్తి డైరెక్టరు బంగారు పతకంతో పాటు డిగ్రీ పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసరు ఆర్.వి.రాజకుమార్ ఉత్తీర్ణులను ఉద్దేశించి అన్నారు.